పథకాలు అందిచడంలో అంకితభావం చూపాలి : డిప్యూటి సిఎం

విశాలాంధ్ర- తిరుపతి : మానవసేవే మాధవసేవ అని నమ్మి మన ముఖ్యమంత్రి పేదలకు అండగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని వాటిని అంకితభావంతో అందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చూడాల్సిన భాద్యత వుందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో శ్రీకాళహస్తి నియోజక వర్గ సమీక్ష జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఉపముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా ప్రణాళిక శాఖ నిర్వహించగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి , జెసి డి.కె.బాలాజీ , ఆర్డిఓ రామారావు, జిల్లా , డివిజన్ , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్వాగతో పన్యాసంలో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హతగల ప్రతి పేదవాడికి అందాలని, అభివృద్ధి కార్యక్ర మాలు వేగవంతం చేయడానికే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే చంద్రగిరి, గూడూరు నియోజక వర్గాల సమీక్ష నిర్వహించామని, నేడు శ్రీకాళహస్తి నియోజక వర్గ అభివృద్ధి , సమస్యలపై జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఉపముఖ్యమంత్రి అధ్యక్షతన శ్రీకాళహస్తి శాసన సభ్యులు సూచించ మేరకు అధికారుల పరిధిలో ఉన్నవాటికి పరిష్కారం చూపడం , అవసరాన్ని ప్రాదాన్యత తీసుకుని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. నియోజక వర్గ సమావేశాలో చర్చకు వచ్చిన అంశాలు ప్రభుత్వానికి నివేదించి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ , జేసి లకు సూచించారు.నియోజక వర్గ సమీక్షలో సూచించిన అంశాలుపై అధికారులు దృష్టి పెట్టాలని, ప్రభుత్వానికి నివేదించాల్సినవి వెంటనే పంపాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా, నియోజక వర్గ ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

7న " బీపీ మండల్ డేకు తరలి రండి" : బీసీ సంఘర్షణ సమితి

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక కొర్లగుంట , డిబిఆర్ రోడ్డులోని బీపీ మండల్ విగ్రహం వద్ద మండల్ డేను ఘనంగా నిర్వహించుకుంటామని. బీసీ సంఘర్షణ సమితి కార్యవర్గ ప్రధాన నేతలు బుసగాని లక్ష్మయ్య , అక్కి నపల్లి లక్ష్మయ్య , శ్రీమంతుల రామయ్య , అశోక్ సామ్రాట్ యాదవ్ , రమణ , శాకం ప్రభాకర్ , కట్టమంచి చంద్రబాబు తదితరులు పిలుపునిచ్చారు. శనివారం ప్రెస్ క్లబ్ లో మీడియా మిత్రులతో వీరు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలంతా ఈ కార్యక్రమానికి తరలిరా వాలని , వీరు కోరారు. 80 శాతం ఉన్న ఓబీసీ లకు రాజ్యాధికారం కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వల్ప శాతం ఉన్న అగ్ర కులాలు రాజ్యమేలుతున్నారన్నారు. 1979లో బీపీ మండల్ బీసీల స్థితిగతులపై కేంద్రానికి లేఖ సమర్పించారన్నారు. అప్పట్లో సెంట్రల్ దీనిని తొక్కిపట్టి 1990లో తిరిగి స్వార్థ ప్రయోజనాల కోసం బయటకు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ రాజకీయ ఆటలిక సాగవన్నారు. అడవుల్లోని జంతువుల లెక్కలు చెబుతున్న ఈ రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడితీసుకొచ్చి బీసీలజ నగణ, కులగణల నుబహిర్గతంచేసేలా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రతిరోజు ప్రసాదం పంపిణీ

విశాలాంధ్ర - వెంకటగిరి : మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ ఈ రోజు వెంకటగిరి శ్రీ పోలేరమ్మ గుడి దగ్గర కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారువెంకటగిరి గ్రామశక్తి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకునే భక్తులకు 365 రోజులు పాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు..ప్రసాదం వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పోలేరమ్మ తల్లికి చిన్ననాటి నుండి మనసులో ఉన్న కోరిక ఈ రోజు నెరవేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని.ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ఆ తల్లి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలకి శ్రీకారం చుడతానని డాక్టర్ మస్తాన్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ "ప్రకృతి కుమార్" మాట్లాడుతూ... ఎవరైనా సరే పోలేరమ్మ ఆశీస్సులతో కార్యక్రమాలు చేపడుతూ ఉం టారు.మంచి మనసున్న డాక్టర్ మస్తాన్ యాదవ్ చేసిన ఈ కార్యక్రమం గొప్ప సంస్కృతి సంప్రదా యాలకు నాంది పలుకుతుందని.ఆ తల్లి దయవల్ల వారి కుటుంబ సభ్యులు సంతోషంగా గడపాలని ఆశిస్తున్నాను.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసి క్యూటర్ "ప్రకృతి కుమారు,వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీనాయకులు కార్యకర్తలు, అభిమానులు, డాక్టర్‌మస్తాన్‌యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని రామచంద్రాపురం అంగన్ వాడీ టీచరు సురేఖ చెప్పారు. తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో శనివారం తల్లి వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ప్రతి యేటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాలు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సురేఖ తెలిపారు. తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నా మన్నా రు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లి ముర్రు పాలు పట్టించాల న్నారు. అపుడే బిడ్డలు ఆరోగ్య వంతంగా పెరుగుతారన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే శిశువు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలకు ఇంటి వద్దకే పౌష్టికాహారం అందిస్తోందన్నారు. ఈ అవకాశం వారు వినియోగించుకోవాలని సురేఖ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ ఆయా జయమ్మ, ఆశా వర్కరు మంజుల, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐసిఎస్ ఫౌండేషన్ దాతృత్వం

విశాలాంధ్ర - బాలాయపల్లి : ఐ సి ఎస్ రూరల్ ఫౌండేషన్ ద్వారా రైతులకు అండగా ఉంటామని ఆ ఫౌండేషన్ నిర్వాహకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గొట్టి కాడు గ్రామంలో ఉన్న చెరువు మరమ్మతులు పనులు నిర్వహణ చేపట్టేందుకు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చెరువు మరమ్మత్తుల పనులు చేపట్టి పాడి రైతుల పశువులకు నీటి వసతులు కల్పించేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు. ఇక రైతులు పంటలకు నీటి కొరత లేకుండా చూసుకోవడంతో పాటు చెరువు కట్ట మరమ్మతులు చేపట్టి అభివృద్ధి చేసేందుకు ముందు ఉంటా మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెందోటి సుప్రజ, వైసీపీ నాయకులు వెందోటి హరికృష్ణ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

గంజాయి పట్టివేత - వ్యక్తి అరెస్టు

లక్షా యాభై వేల రూపాయల విలువగల 6 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - వెంకటగిరి : ఎస్పీ ఆదేశాలతో మరియు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో రాజేంద్ర , తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో వెంకటగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్లలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోకు సంబంధించిన నేరముల గురించి గాలిస్తుండుగా వెంకటగిరి బస్టాండ్ ఆవరణములో తిరుపతికి పోవు బస్సులు నిలుపు ఫ్లాట్ ఫారం నెంబర్.01 వద్ద బీహార్ కు చెందిన 1. జైవిన్ సాహ్ ఏ జైవిన్ జోసెఫ్ అను వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా, అతనిని అదుపులోనికి తీసుకొని విచారించగా, విచారణలో సదరు ముద్దాయి దగ్గర సుమారు .1,50, 000/- విలువల గల 6 గంజాయిని గుర్తించడమైనది. గంజాయి గురించి వివరములు అడుగగా అతని స్నేహితుడైన ఎ2. తమిళనాడుకి చెందిన శివ అనే వ్యక్తి తనకు.21,000/- డబ్బులు ఇచ్చి, అతనికి తెలిసిన వ్యక్తి అయిన ఎ3. ఒరిస్సాకు చెందిన నకుల మాలిక్ అనే వ్యక్తి వద్దకు వెళ్లి గంజాయిని కొనుగోలు చేసుకొని రావలసిందిగా చెప్పగా నేను కొనుక్కోనివస్తున్నానని అందుకు గాను తనకు 15,000/- రూపాయిలు ఇస్తాడని చెప్పినాడు, అంతట సదరు ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాం డుకు తరలించడమైనది మరియు మిగిలిన ఇద్దరు ముద్దాయిల కొరకు, కేసు దర్యాప్తును కొనసాగి స్తున్నామని ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పై దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ / యస్. గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ /జె.మునిశేఖర్, కానిస్టేబుల్స్ /యస్.కె. రఫీ, యన్. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది

- పదవి విరమణ చేసినా పెదవవీ విరమణ చేయలేదు
- కన్నతల్లి మాతృభాష జన్మభూమిని గౌరవించాలి
- భారత మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడు

విశాలాంధ్ర - చంద్రగిరి: దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని విద్యార్థులు విదేశాలకు వెళ్లి మంచి చదువులు చదువుకొని బాగా సంపాదించుకుని తిరిగి భారతదేశానికి రావాలని భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. శనివారం శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో జరిగిన ఆ కళాశాల 12వ పట్టభద్రుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి తన విలువైన సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు. శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత యంబియు ఛాన్సులర్ మంచు మోహన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత విద్యార్థులకు వెంకయ్య నాయుడు చేతులు మీదుగా ప్రొవిజనల్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విద్యానికేతన్ విద్యాసంస్థల ప్రాంగణాన్ని కలియ తిరిగిన వెంకయ్య నాయుడు పచ్చదనంతి పాటు పరిశుభ్రంగా ఇంత పెద్ద ఆవరణాన్ని ఉంచుకున్న మోహన్ బాబును పొగడ్తలతో ముంచెత్తారు. ఆయా శాఖాధిపతులు హాజరైన ఈ కార్యక్ర మంలో యంబియు వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఎం బి యు సిఇఓ ప్రోఛాన్సలర్ మంచు విష్ణు, వెంకయ్య నాయుడు గురించి వివరించారు. తరువాత వెంకయ్య నాయుడు తన రాజకీయ నిజ జీవిత అనుభవాలను రంగలించి విద్యార్థులకు దేశ భవిష్యత్తును నిర్దేశించే మార్గదర్శకాలైన విలువైన సందేశాలను ఇచ్చారు. డిగ్రీ అన్నది ఓ పత్రం కాదని ప్రతి విద్యార్థి దేశాన్ని ప్రేమించాలని దేశం అంటే మనుషులన్న సంగతిని మరచిపోరాదన్నారు. తాను పదవీ విరమణ చేసినా పెదవీ విరమణ చేయకుండా దేశ విదేశాలలో భారతదేశ సంస్కృతి సాంప్రదా యాలను తెలియపరుస్తూ తెలుగువారిని జాగృతి పరుస్తున్నట్లు తెలిపారు. మాతృభాష కన్నతల్లి జన్మభూమిని మరవరా దన్నారు. మాతృభాష కండ్లు అయితే ఇతర భాషలు కళ్లద్దాలాంటివన్నారు. గూగుల్ పై శ్రద్ధ ఉన్నా గురువును మరవకూడదని చలోక్తి విసిరారు. రాజకీయాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరు ఏ పార్టీలోనైనా కొనసాగవచ్చు అని అవినీతి రహిత పాలన అందించాలని పిలుపుని చ్చారు. రాజకీయాల్లో నీతి ప్రమాణాలు పాటించాలని స్థాయి దిగజా రకుండా భావితరాల వారికి రోల్ మోడల్ గా ఉండాలన్నారు. సూర్యోదయంతో పాటు నిద్ర లేచి రాత్రి 7,8 గంటల తర్వాత నెట్ చూడరాదని హితవు పలికారు. అలా చూస్తే దానివల్ల కలిగే అనర్థాలను వివరించారు.

వైసీపీ అల్లరిమూక ఆగడాలకు హద్దేలేదు: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లోని రిజర్వాయర్లు సందర్శిస్తున్న క్రమంలో శుక్రవారం పుంగనూరు సంఘటన యావత్ ప్రజానీకం చూశారని, వైసీపీ అల్లరిమూకల ఆగడాలకు హద్దే లేకుండా పోయిందని, పుంగనూరు పుడింగికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్ కేటగిరీ కలిగే ఉన్న చంద్రబాబుకి, వైసీపీ గూండాలు అల్లరి మూక ఒక భయానక సంఘటన జరగడానికి కారణమైందన్నారు. పుంగనూరులో రౌడీ రాజ్యం నడిచిందన్నారు. పోలీసులకు ఇవేమీ కనిపించడం లేదన్నారు. పుంగనూరు పుడుంగి, ఆంధ్ర వీరప్పన్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ అల్లర్లకు ప్రధాన కారణమన్నారు. పుంగనూరు ఏమైనా మీ తాత జాగీరా అని తీవ్రంగా విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రజల్లో బలపడుతోందని వైసీపీ నేతలలో భయాందోళన కలిగి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టి ఆ బురదను తెలుగుదేశం పార్టీపై నెట్టుతున్నారని ఆరోపించారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని అప్పుడు మీ పరిస్థితి ఏంటో గుర్తుంచుకోండన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వాటంబేటి శివకుమార్, ఇజ్రాయిల్, నాయకులు రహీం, రావూరి సురేంద్ర, సందీప్, గాయం రమణయ్య, సునీల్, జనార్ధన్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించనున్న ఫార్మా డీ విద్యార్థులు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ఫార్మా డీ విద్యార్థులు కీలకపాత్ర పోషించనున్నట్లు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ భారతి అన్నారు. శనివారం మండలం పరిధిలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మా డి విద్యార్థులు ప్రధాన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అనంతరం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ నిరంజన్ బాబు మాట్లాడుతూ ఫార్మా డీ విద్యార్థులు డ్రగ్ సేఫ్టీ అసోసియేట్స్ గా, క్లినికల్ ట్రైల్స్ విభాగాల్లో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ అప్పారావు, డాక్టర్ నరసింహ, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- తిరుపతి: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ఇస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఓజిలి మండల అధ్యక్షు రాలు గడ్డం అరుణారెడ్డి ఆధ్వర్యంలో ఆమె స్వగ్రామమైన బట్ల కనుపూరు మరియు దేవుని కండ్రిగ, దొట్లమెట్ట గ్రామంలో గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ,వివిధ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రజనీకాంత్, వైసీపీ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,కనుమూరు గోపాల్ రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, పాదర్తి హరి రెడ్డి, ఏ పి యం నిర్మల ,గురవయ్య, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలు అధిగమించిన మహిళా శక్తి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పన్నుల బాదుడుతో విసుగెత్తిపోయిన మహిళా లోకం ఈరోజు అధికార నిర్బంధాలను అధిగమించి చంద్రన్న సభకు కదం తొక్కి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరిక పంపడం శుభపరిణామమని శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజెక్టుల విధ్వంసం పై యుద్ధ భేరి కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనడానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని మహిళా లోకం పోటెత్తడం ఆనందదాయకం అని నివేదిత హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు యం.సుబ్బయ్య, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బిసి విభాగం నాయకులు పూల శేఖర్, శ్రీమతి విజయ, సుబ్రహ్మణ్యం, నూర్ మహమ్మద్, దిల్షాద్, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజావీధిలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలిల సహకారంతో 37 మంది పేద దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా పి. విజయ, ఎం. లక్ష్మి వ్యవహరించి 5వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన, మహిళ మండలి అధ్యకురాలు జమునమ్మ, కార్యదర్శి స్నేహలత రెడ్డి, ఎస్. లక్ష్మి, రెడ్ సంస్థ ప్రెసిడెంట్ జానా సుధీర్, మెదురు శ్రీనివాస ఆచారి, పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్ఐఎంసీలో 8వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ లో 2024 విద్యా సంవత్సరంలో ఎనిమిదో (8వ)తరగతి ప్రవేశానికై జాతీయ స్థాయిలో 02 డిసెంబర్ 2023న ప్రవేశ పరీక్ష నిర్వాహించబడునని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాఎం.ఎస్.విశ్వ నాథ్ రెడ్డి తెలియ చేశారు . ఈ పరీక్షకు 02 జూలై 2011 నుండి 01 జనవరి 2013 మధ్య జన్మించిన విద్యార్థిని విద్యార్థులు అర్హులు అని, ప్రవేశ పరీక్ష విధానము, ధరకాస్తులు కొరకు మరిన్ని వివరాలకు 9399976999 / 8688888802/03 నెంబరులకు సంప్రదించ వచ్చునని తెలిపారు.

మామిడి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన

విశాలాంధ్ర - చంద్రగిరి: పనబాకం గ్రామము లో మామిడి లో సరైన పద్ధతిలో కొమ్మ కత్తిరింపులు ఏ విధంగా చెయ్యాలి అన్న అంశము పైన క్షేత్ర స్థాయిలో అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా చిగురు మరియు పూత దశలో వచ్చే తేనె మంచు పురుగు ఉధృతిని తగ్గించ వచ్చును. కొమ్మ కత్తిరింపులు తరువాత తప్పనిసరిగా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. , క్లోరోపైరిపాస్ 3 ఎం.ఎల్ జిగురు 0.5 ఎం.ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి చెట్టు బెరడు, లోపలి కొమ్మలు అన్ని బాగా తడిచేలా పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ, గ్రామ ఉద్యాన సహాయకురాలు ప్రియాంక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నేదురుమల్లికి కృతజ్ఞతలు తెలియజేసిన పిఎసిఎస్ అధ్యక్షులు

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో వెంకటగిరి పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమితులైన కాల్తీ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి , దక్కిలి మండలం దగ్గవోలు పిఎసిఎస్ చైర్మన్ గా ఎంపికైన ఘట్టమనేని శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలు తప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు . తమపై నమ్మకంతో పార్టీలో గుర్తింపు ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ రైతు సహకార సంఘాల అభ్యున్నతికి కృషిచేసి రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచిపేరుతీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మన వెంకటగిరి భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా, దక్కిలి మండలము, దేవుదు వెల్లంపల్లి గ్రామము నందు తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు సూచనలు మేరకు వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి అధ్యక్షతన, మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య సహకారంతో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా "మహాశక్తి" కార్యక్రమం జరిగిందిదేవుదు వెల్లంపల్లి గ్రామములో ఇంటింటికి తిరుగుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.లికురుగొండ్ల రామకృష్ణ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి 1,22,000 రూపాయలు అందబోతుందిలిచంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చిన భవిష్యత్తుకి గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు ఏడాదికి 15 వేల రూపాయలు, మహిళల అందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, యువగళం ద్వారా ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయల నిరుద్యోగ భృతి, అన్నదాతకి ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇంటి ఇంటికి సురక్షిత మంచినీటి పథకం తదితర పథకాల గురించి మహిళ నేతలు మరియు మండల నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉషా, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు రుద్రాక్షుల కౌసల్యమ్మ, మండల ప్రధాన కార్యదర్శి బల్లమ్ కుమార్, యూనిట్ ఇంఛార్జీలు రమేష్, కోటయ్య, పీపీ చౌదరి, వెంకటయ్య, మూర్తి, కొండయ్య, భాస్కర్ రెడ్డి, మండల %టాజ% సెల్ అధ్యక్షులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలతోనే బిడ్డ ఆరోగ్యం

విశాలాంధ్ర - గూడూరు : తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతారని అంగన్వాడి సూపర్వైజర్ హైమావతి అన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని విందూరు జీఎస్. కండ్రిగలో తల్లిపాల వార్షికోత్సవాలు అంగన్వాడీ సూపర్వైజర్ హైమావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురిటి పిల్లల తల్లులకు, తల్లిపాలు, ముర్రు పాలు వలన పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. బిడ్డను ప్రసవించిన అనంతరం మొట్టమొదటి సారిగా ముర్రుపాలను బిడ్డకు తప్పనిసరిగా అందివ్వాలని, ముర్రు పాలు రోగనిరోధక శక్తి కలిగి ఉంటుందన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు ఎటువంటి ద్రవ ఆహారం ఇవ్వ కూడదని, తల్లిపాలే సరిపోతుందన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఉన్న వారికి, తల్లిపాలను నిలువ ఉంచడం, పిల్లలకు పాలు ఎలా పట్టాలి, పిల్లలకు పాలిచ్చే తల్లులు అనారోగ్యాలకు గురితల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పురిటి బిడ్డల తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు కోటేశ్వరి, స్వర్ణలత అరుణ, కార్యకర్తలు, పిల్లలు గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పిఎస్ఆర్ పార్క్ వద్ద వెంకయ్య(45) అనే వ్యక్తి శుక్రవారం అర్థరాత్రి మ దారుణ హత్యకు గురయ్యాడు. పాత కక్షలు నేపథ్యంలో కాపు కాసి కళ్లల్లో కారం చల్లి కత్తులతో దాడి చేయడంతో వెంకయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని హత్య చేయడంలో నలుగురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పథకం ప్రకారం ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఫీజు తీసేసి హత్య చేసిన అనంతరం మళ్లీ ఫీజు వేసి దుండగులు పరారైనట్లు కొంతమంది స్థానికులు తెలిపారు. మృతుడు వెంకయ్య గతంలో గంజాయి అమ్మేవాడు. ప్రస్తుతం వడ్డీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పుంగనూరు సంఘటన చాలా బాధాకరం

----- పులివర్తి సుధా రెడ్డి -----

విశాలాంధ్ర - చంద్రగిరి: శుక్రవారం పుంగనూరులో జరిగిన సంఘటన చాలా బాధాకరణమని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. పుంగనూరులో టిడిపి నాయకులు పై జరిగిన అరాచక కార్యక్రమానికి నిరసనగా నాని ఆదేశాలతో శనివారం రాత్రి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులతో కలిపి ఆమె శాంతి యుతంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. చంద్రగిరి టవర్ క్లాక్ నుండి నాగాలమ్మ మలుపు వద్ద వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ శుక్రవారం పుంగునూరులో జరిగిన సంఘటన అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాశి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరిచే విధంగా అధికార పక్షం నాయకులు ప్రవర్తించిన తీరు చాలా బాధాక రమైన అన్నారు. సాగునీరు ప్రాజెక్టుల సందర్శన కోసం తమ అధినాయకుడు చంద్రబాబు పర్యటిస్తుంటే ఇలా అడ్డుకొని తమ పార్టీ నాయకులు పై దాడి చేయడం సమంజసం కాదన్నారు. ఇది ప్రజాస్వామ్యమని నాయకులు ఎవరైనా పర్యటించవచ్చని ప్రతిపక్షం నిరసన కార్యక్ర మాలు చేపట్టడానికి వస్తుంటే అదే సమయంలో పాలక పక్షం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ఉద్దేశ పూర్వకంగా ప్రతిపక్ష నాయకులను రెచ్చగొట్టడానికే పాలకపక్ష నాయకులు ఇలా ప్రవర్తించారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. గతంలో ఎంతోమంది నిరసనలు తెలిపినా ఇలాంటి దురదృష్టకర సంస్కృతి చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసన తెలుపుకోవచ్చని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయం ఎంతో హుందాగా ఉండేదని పాలక ప్రతిపక్ష నాయకులు ఒకరినొకరు గౌరవించుకునే సంస్కృతి ఉండేదన్నారు. ప్రస్తుతం వయసుకు గౌరవం లేదు, చెట్టమంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన సంఘ టనలో బడా రాజకీయ నాయకులు కానీ పెద్ద పోలీసు ఉన్నతా ధికారులుకు గాని ఎలాంటి హానీ జరగక ఇరు పార్టీల కార్య కర్తలు, దిగువస్థాయి పోలీసు సిబ్బంది గాయాలవటం దురదృష్టకర మన్నారు. అంతకు ముందుగా నియోజకవర్గంలోని టిడిపి కార్యక ర్తలు అందరూ స్థానిక బస్టాండ్ టవర్ క్లాక్ కూడలి వద్ద చేరుకుని మానవహారం నిర్వహించారు. సైకో పాలనను సాగనంపదాం సైకిల్ ను ఆదరిద్దాం, పాపాల పెద్దిరెడ్డి అరాచకాలు నశించాలంటూ నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, దక్కిలి, ఏర్పేడు, తడ, డి.వి.సత్రం, నారాయణవనం,
వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి,
యాదమరి, చిత్తూరు రూరల్, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జిల్లాలో బంద్ ప్రశాంతం

స్తంభించిన రవాణా వ్యవస్థ - పూతలపటల్లో పోటాపోటీగా దిష్టిబొమ్మలు దగ్ధం

విశాలాంధ్ర - చిత్తూరు : పుంగనూరులో శుక్రవారం పోలీసులపై జరిగిన దాడి నిరసిస్తూ వైసిపి పిలుపుమేరకు శనివారం చిత్తూరు జిల్లాలో బంద్ పాక్షికంగా ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలో కొన్ని చదురుమదురు సంఘటన మినహా బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఆర్టీసీ బస్సులన్నీ ముందస్తుగా డిపోలకే పరిమిత కావడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది దీంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కొంత ఇబ్బందికి లోనయ్యారు. ఆటోలో ఇతర వాహనాలు యధావిధిగా నడిచాయి. బంద్ పిలుపుతో ముందు జాగ్రత్తగా ప్రైవేట్ విద్యా సంస్థలకు యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు సంస్థలు యధావిధిగా పనిచేశాయి. జిల్లా కేంద్రమైన చిత్తూరులో వైసీపీ నేతలు శనివారం ఉదయం వాహనాల్లో పర్యటిస్తూ దుకాణాలను మూయించడం ప్రైవేట్ బస్సులను అడ్డుకో వడం జరిగింది. మధ్యాహ్నానికి యధావిధిగా తిరిగి దుకాణాలు తెరుచుకున్నాయి. కుప్పంలో కర్ణాటక వెళ్లే బస్సును వైసిపి నేతలు అడ్డుకోవడంతో కర్ణాటక ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్ లోని వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది మండల కేంద్రమైన పూతలపట్టులో శనివారం కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. టీడిపికి చెందిన ఫ్లెక్సీలను వైసీపీ శ్రేణులు చించి వేయడంతో దీన్ని నిరసిస్తూ టీడిపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠా యించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పుంగనూరులో పోలీసులపై జరిగిన దాడిని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు తన కార్యకర్తలతో పూత లపట్టులో ఆందోళనకు దిగి టీడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో కొంతసేపు పూతల పట్టులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి . చిత్తూరు లో అమర రాజా సంస్థకు చెందిన బస్సును వైసీపీ శ్రేణులు అటగాయించి టైర్లల్లో లో గాలి తీసి అద్దాలను ధ్వంసం చేసి బస్సులో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు . జిల్లాలో బంద్ నేపథ్యంలో పోలీసులు పలు ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పుంగనూరు ప్రశాంతతను కాపాడండి

- సభలు సమావేశాలు జరుపుకోవడం రాజకీయ పార్టీల హక్కు'
- కవ్వింపు చర్యలు, పరస్పర దాడులు అనాగరికం
- దుర్ఘటనపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి: సిపిఐ

విశాలాంధ్ర - పుంగనూరు: జిల్లాలో ప్రశాంత వాతావరణం కల్గి, కక్షలు కార్పన్యాలకు దూరంగా ఉంటున్న పుంగనూరు పట్టణంలో అశాంతి నెలకొనడం రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసుల వైఫల్యమేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ. జనార్ధన్, పట్టణ కార్యదర్శి రామ్మూర్తి ఒక ప్రక టనలో పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన దుర్ఘటన ప్రజాస్వామ్యానికే మాయని మచ్చని పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి నందు వలనే పరస్పర దాడులకు ఇరు వర్గాలు పూనుకు న్నారని, సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేత నీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పుంగనూరులో కార్యక్రమం లేకపో యినప్పటికీ పుంగనూరు రహదారిలోనే పయనించకూడదని అధికార పార్టీ భావించడం సమంజ సంగా లేదన్నారు. సభలు, సమావేశాలు జరుపుకోవడం ప్రజాస్వామ్యంలో సర్వసాధారణమని అన్ని పార్టీల హక్కుఅని వాటిని అడ్డుకోవడం అధికార పార్టీకి గానీ, పోలీసులకు గాని తగదని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పైన నిలదీసేందుకు ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తుంటే పలుమార్లు పోలీసులు గృహ నిర్బంధం చేసి కట్టు కదల నీయ కుండా చేసిన విషయం పోలీసులు మర్చిపోరాదన్నారు. ఆ పరిస్థితుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడే వారిపై ముందస్తుగా ఎందుకు చర్య తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులకు పూనుకోవడం అనాగరిక చర్యని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. జల యజ్ఞంలో భాగంగా హంద్రీ-నీవా ,గాలేరు-నగరి పూర్తిచేసి సత్వరం రైతాంగానికి సాగునీరు అందించి ఉంటే రాయలసీమ ప్రజల్లో అశాంతి ఉండేది కాదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ,పూర్తి పారదర్శ కతతో, అవినీతికి ఆస్కారంలేకుండా చేపట్టాలనిడిమాండ్‌చేశారు. ఈ దాడులలో పోలీసులు సైతం గాయపడడం శోచనీయం అన్నారు..జుడిషియల్ విచారణతో నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర- తిరుపతి : విజయపురం మండలం లోని గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యల పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆ యూనియన్ అధ్యక్షులు యేసు పాదం అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ య్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛభారత్ పేరుతో ప్రతి పంచాయతీలోనూ కూడా కార్మికుల నియమించడం జరిగింది, గ్రామంలో ఉన్న చెత్తనంతా సేకరించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఎరువులను తయారు చేస్తారు, కానీ కార్మికులు ప్రతిరోజు పంచాయతీ లో ఉన్నటువ ంటి మురికి కాల్వల తీస్తూ గ్రామాన్ని శుభ్రపరుస్తూ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ పనిచే యుచున్న కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు సక్రమంగా చెల్లించడం లేదు, ఎప్పటికీ సుమారు 18 నెల జీతాలు పెండింగ్లో ఉంది, అధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని రాష్ట్రస్థాయి ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మన జిల్లా కలెక్టర్ గారి దృశ్యం కూడా సమస్యను తీసుకెళ్లడం జరిగింది. 15 ఫైనాన్స్ ద్వారా జీతాలు చెల్లిస్తామని అధికారులు చెప్పడం జరిగింది అన్ని మండలాలకు నిధులు కేటాయించిన సందర్భంగా ప్రత్యే కించి గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు జీతాలు చెలించలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా జిల్లా ఉపాధ్యక్షులు ఏసు పాదం, గ్రీన్ అంబాసిడర్ మండల అధ్యక్షు, కార్యదర్శి చెంచు రామయ్య,రవి, ఏలుమాలై,సుధాకర్ రవి కార్మికులు పాల్గొన్నారు.

బంద్ విజయ వంతం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని వైకాపా అధిష్టానం పిలుపు మేరకు ప్రజలు బంద్‌ను విజయవంతం చేశారు. అలాగే సోమల బస్ స్టాండ్ కూడలిలో చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలుచేశారు. మండలం ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు గంగాధర రాయల్ ఎం.పి.పి.ఈశ్వరయ్య వైస్ ఎంపిపి ప్రభాకర్ సయ్యద్ భాష సింగిల్ విండో అధ్యక్షుడు డా.వెంకటేశ్వర రావు సీనియర్ నేతలు ఎ. మోహన్, నాగేశ్వరరావు వి.వి.రమణ,శ్రీరాములు,శ్రీనివాసులుచక్రపాణిఎస్.విరమణ,సాంబయ్య వాసుదేవయ్య పాల్గొన్నారు.

పలమనేరులో బంద్ ప్రశాంతం

విశాలాంధ్ర - పలమనేరు : శుక్రవారం పుంగనూరులో జరిగిన అల్లర్ల దృష్ట్యా స్థానిక పట్టణంలోని పద్మశ్రీ సర్కిల వద్ద శనివారం ఉదయం పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ప్రజలు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందుకు సంఘీభావం తెలిపారు. ఉదయం నుండే వైసిపి నాయకులు రోడ్లపైకి వచ్చి టైర్లకు నిప్పు పెట్టి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎక్కడి వాహనాలను అక్కడ అడ్డుకొని తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మ కమల్, కిరణ్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, టౌన్ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,స్థానిక కౌన్సిలర్లు కోదండ రామయ్య, బి ఆర్ సి కుమార్, మండి సుధా, హైదర్, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, రహీం ఖాన్, ప్రసాద్ రెడ్డి,రమేష్ రెడ్డి, రవి, హేమంత్,మూర్తి, శ్యామ్, ముజ్జు, మున్నా, ఎర్రబల్లి శ్రీనివాసులు,జగ్గా, వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యక్ష పద్ధతిలో బోధన

విశాలాంధ్ర - పలమనేరు : నో బ్యాగ్ డే సందర్భంగా ఎంపీపీ ఎస్ సాంబార్ పూరులో క్షేత్ర స్థాయి లో వివిధ రకాల పంటలను పరిశీలించి వరి పంటలలో వివిధ దశలను వరినాట్లు వేసే విధానం పై అవగాహన కల్పించడం కిరణజన్య సంయోగక్రియ గురించి వివరించడం వంటలను పండించడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సాధకబాధకాలను విద్యార్థులకు అర్థమయ్యేలా ప్రత్యక్ష పద్ధతిలో చూపించడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తి ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరి గోవిందయ్య,ఉపాధ్యాయులు గురుమూర్తి, గురునాథం గౌడుతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆడికృత్తిక

విశాలాంధ్ర - పలమనేరు : ఘనంగా ఆడికృత్తిక పండగ సందర్భంగా శనివారం తిరుత్తణికి. కె.జి.ఎఫ్ నుండి పలమనేరు.మీదగా వెళుతున్నపాదయాత్రికులకు సుమారు 20 మందిభక్తుల కుఅల్ప హారపా ట్లాలను అందజేయడం జరిగిందన్నారు. తిరుత్తణికి క్షేమంగావెళ్ళి సుబ్రహ్మణ్య స్వామి దర్శనం చేసుకొని తిరిగి రావాలని పలమనేరు పట్టణానికి చెందిన సేవా కార్యకర్త మధు మోహన్ రావు తెలిపారు.

పుంగనూరులో బంద్ ప్రశాంతం

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రోజు పుంగనూరుకు రాకలో భాగంగా హింసకరమైన సంఘటనలో నిన్నటి రోజున టిడిపి శ్రేణుల రాళ్ల దాడిలో పోలీసులు తీవ్ర గాయాలు కావడంతో పోలీసులకు సంఘీభావం తెలుపుతూ వైయస్సార్ పార్టీ శనివారం రోజున బందుకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా పుంగనూరు ప్రాంతంలో వైసిపి నాయకులు శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి ప్రశాంతంగా బంధు నిర్వహించడం జరిగింది అరకొర దుకాణాలు తేల్చుకున్నప్పటికీ బలవంతంగా దుకాణదారులను ముయించలేదు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు హింసాత్మక ఘటనలకు వారి పార్టీ నాయకులు పాల్పడే విధంగా రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదన్నారు పుంగునూరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు దాడులకు పాల్పడుతున్నారు ఎన్ని దాడులు చేసిన పుంగనూరు లోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ టిడిపి వచ్చే ప్రసక్తే లేదని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కులాలు మతాలకు పార్టీలకు అతీతంగా పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయడం జరుగుతుందన్నారు జిల్లాలో ఏ ఎన్నికల్లో అయినా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై నారా చంద్రబాబు నాయుడు ఆదిపత్యం సాధించిన పాపాన పోలేదన్నారు అలాంటి వ్యక్తి రాబోయే 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఉనికి కోల్పోతుందని ఉద్దేశంతో పార్టీ నాయకులను కార్యకర్తలు నారా చంద్రబాబు నాయుడు రెచ్చగొట్టి ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

40 మందిని అదుపులోకి తీసుకున్నాం

ఏవన్‌గా టిడిపి నేత చల్లా రామచంద్రారెడ్డి: డిఐజి

విశాలాంధ్ర- చిత్తూరు: పుంగనూరులో శుక్రవారం పోలీసులపై దాడి చేసి గాయపరిచిన సంఘటన పరంగా 40 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన చిత్తూరు లో విలేకరులతో మాట్లాడు తూ విధి నిర్వహణలో ఉన్న పోలీసులను విచక్షణా రహితంగా బీర్ బాటిల్స్, కర్రలు, రాళ్ళతో దాడిచేసి గాయపరచడం ఎంతో క్రూరత్వం అన్నారు.అనుమతి లేని మార్గంలో రావడానికి ప్రయత్నించి శాంతి భద్రతలకు బంగం కలిగించే ఉద్దేశంతో పోలీసులపై దాడులకు పాల్పడి అల్లర్లు సృష్టించిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా నిర్ణయించిన మార్గంలో కాకుండా అకస్మా తుగా మార్చుకొని పుంగనూరులోనికి ప్రవేశించాలని ప్రయత్నించి అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో గొడవకు దిగి వారి విధులకు ఆటంకం కలిగించి అక్కడ ఉన్న బ్యారికేడ్లను తొలగించారని. ఈ క్రమంలో అల్లరి మూకలను అదుపు చేసే క్రమంలో స్వల్పంగా లాఠీఛార్జ్‌చేసి నాఅల్లరి మూకలో అక్కడి నుండి వెళ్ళకుండా పెద్ద పెద్ద రాళ్ళ కర్రలు బీరు బాటలతో పోలీసుల పైకి దాడి చేయడం జరిగి ందన్నారు .ఈ దాడిలో 13 మంది పోలీసులకు తీవ్ర గాయాలు కాగా రెండు పోలీస్ వాహనాలకు నిప్పు పెట్టడం జరిగిందన్నారు కొంత మంది అల్లరి మూకలు పోలీసుల వెంటపడి కర్రల వాళ్లతో తో దాడి చేయడం చాల దురదృష్టకరమన్నారు. ఈ సంఘటన పక్క ప్రణాళికతో జరిగినట్టుగుర్తించామన్నారు. ఈ ఘటనలో పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ప్రోద్బలంతోనే జరిగినట్లు గుర్తించి అతనిపై 307 కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఈ చర్యలో బాగంగా ఇప్పటికే వీడియోల ద్వారా 40 మందిని గుర్తించి వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీడియోలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఇందులో పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చంద్రబాబు నాయుడు ప్రసంగం ఉంటే అతనిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇంకా దర్యాప్తు జరుగుతోందని ఎవరైతే ఈ అల్లర్లకు పాల్పడ్డారో అందరిని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.గాయాలైన పోలీసులను పుంగనూరు హాస్పిటల్ నుండి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రిశాంతి రెడ్డి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మండలంలో బంద్ విజయవంతం

విశాలాంధ్ర - వి. కోట : పుంగనూరులో శుక్రవారం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సృష్టించిన అల్లర్లు నేపథ్యంలో జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ జిల్లా బంద్‌కు ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో శనివారం మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది. స్థానిక జెడ్పిటిసి సభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎంపీపీ యువరాజ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజులు ఉదయం ఏడుగంటలకే వైఎస్సార్ సర్కిల్ చేరుకొని వాహనాలను అడ్డుకుంటూ బంద్ కు సహకరించాలనికోరారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళుతూ దుకాణాలను స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన దుకాణ దారులకు అభివాదో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన తెలుగుదేశం పార్టీ దిక్కుతోచని స్థితిలో పడి మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రాలేమని తెలిసి అసహనం కోల్పోయిన ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అరాచకాలను సృష్టించడా నికి పథకం ప్రకారం ఆ పార్టీ నాయకులను రెచ్చగొట్టే పనిలో పడ్డా రన్నారు. అందులో భాగంగానే శుక్రవారం పుంగనూరులో తెలుగు దేశం పార్టీ నాయ కులు రెచ్చిపోయి పోలీసులపైనే రాళ్లు, కర్రలు బీరు బాటిళ్లతో ప్రత్యక్ష దాడులకు పాల్పడి విధి నిర్వహణలో ఉన్న పోలీసులను కొట్టడం తెలుగుదేశం పార్టీ పతనానికి పరాకాష్ట గా అభివర్ణించారు. పుంగనూరులో దాడులకు పాల్పడిన ప్రతిఒ క్కరిపై కేసులు నమోదు చేయడంతో పాటు దాడికి ఉసిగొలపిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై కూడా కేసు నమోదుచే యాలని నినాదాలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు డా, తమీం ఖాన్, లక్షణ్ రెడ్డి, వి. కోట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ అక్మల్ బాష, ఇతర పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కన్నుల పండువగా కళ్యణోత్సవమ్

విశాలాంధ్ర - సదుం : మండల పరిధిలోని నడిగడ్డ గ్రామం లో వెలసిన శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వేంటేశ్వరస్వామికి శనివారం కళ్యణోత్సవమ్ కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. సాయంత్రం స్వామీ వారికీ కళ్యాణం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ గావించారు. ఎంపిపి ఎల్లప్ప జెడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, వైస్ సర్పంచ్ నాగభూషణ రెడ్డి, సురేంద్ర, మణి,బోయకొండ, టీచర్ నటరాజ్, పెద్దబ్బ, చిన్నాబ్బ అచారి,గృహ సారదుల కన్వీనర్ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేరి వైశ్యలను ఓబీసీలో చేర్చాలి

విశాలాంధ్ర - పలమనేరు : తిరుపతిలో మన బేరి వైశ్య సంఘము నకు సంబంధించి ఓబిసిలో చేర్చుటకు సంబంధించిన సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బేరి వైశ్య కళింగ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు డైరెక్టర్ నెల్లూరుకు చెందిన రాజశేఖర్ తిరుపతి సంఘ పెద్దలు మరియు కల్లూరు పలమనేరుకు సంబంధించిన భేరి వైశ్య సంఘం ప్రెసిడెంట్ బి ఆర్ సి కుమార్, ట్రెజరర్ సోమశేఖర్, సెక్రటరీ జగన్నాథం, వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, మరియు రాజన్న, వెంకటేశు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓబీసీలో బేరి వైశ్య కులస్తుల ను చేర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ కులంలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని అందువలన తమ కులాన్ని ఓబీసీలో చేర్చాలనిరాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ఓటమి భయంతోనే పోలీస్‌లపై దాడి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎన్నికల ఓటమి భయంతోనే చంద్రబాబు పోలీస్లపై దాడి చేయించారని రాష్ట్ర మహిళా నాయకురాలు, ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. శుక్రవారం పుంగునూరులో చంద్రబాబు సృష్టించిన పోలీసులపై దాడిని నిరసిస్తూ కార్వేటినగరం మండల కేంద్రంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో శనివారం రోడ్డుపై టైయర్లు కాల్చి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న చేపడుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక, విద్యుత్ శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి చంద్రబాబును కుప్పంలో ఓడిస్తారనే భయంతో రౌడీ మూఖలతో అల్లర్లు సృష్టించి శాంతి భద్రలను కాపాడే పోలీసులపై రాళ్లతో బీరు సీసాలతో దాడి చేయించి, పక్క ప్రణాళిక కారమే టీడీపీ నాయకులు వాహనాల్లో తుపాకులతో వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారిని అసమర్థు ్ని గుడ్డలు తీసేయి అని వివాద స్పద వ్యాక్యలు చేసిన చంద్రబాబుపై కేసునమోదు చేసి ఆరెస్టు చేయాలన్నారు. ఈ క్రమంలో భాగంగా నల్లజెండాలతో వేణుగోపాలస్వామి ఆలయ ఆర్చ్ నుంచి పోలీస్టేషన్ వరకు ర్యాలిగా వెళ్లి చంద్రబాబుపై కేసునమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. అదే విధంగా గాండ్ల మిట్ట కూడలీలో టైయర్లు కాల్నీ రాక పోకలను ఆపి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ అధ్య క్షుడు శేఖర్ రాజు,రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి,ధనంజయవర్మ,మండలకోఆప్షన్‌మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్. ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గోపీనాథ్, శేషాద్రి, శ్రీనివాసులురెడ్డి, లోకనాధనాయుడు, మునికృష్ణ. శివప్రకాష్ మొదలి , చందురాజు, లోకనాథరెడ్డి, వెంకటేష్, మురగయ్య, వెంకటరత్నం, పలువురు పాల్గొన్నారు.

ఆదరణ చూడలేక దాడులకు పాల్పడుతున్నారు

: భీమనేని చిట్టిబాబు

విశాలాంధ్ర - పాలసముద్రం : తెదేపాకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా మూకలు దాడులకు పాల్పడుతున్నారని తెదేపా ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమ సభ్యు డు బీమనేని చిట్టిబాబు నాయుడు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల సంరక్షణ లో విఫలమైన ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పై యుద్ధభేరి ప్రకటించడానికి విచ్చేసిన మన జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు మీద ఉమ్మ డి చిత్తూరు జిల్లా పుంగనూరు, తంబ ళ్లపల్లి, కదిరి నియోజక వర్గం వైసీపీ మూకలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కాన్వ యను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబా బునాయుడు రాకుండా వైకాపా నాయకులు అడ్డుకునే విధంగా ఉసిగొల్పడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిశేఖర్ రాజు, పాలసముద్రం పంచాయతీ పార్టీ అధ్యక్షులు రాఘువన్, మండల పార్టీ కోశాధికారివిజయ్ కుమార్, నియోజకవర్గ ఐ టీడీపీ అధికార ప్రతినిధి కంతం ప్రతాప్ నాయుడు, శేఖర్, నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి రవి నాయుడు, శివకుమార్,నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్లలో వైసీపీ బంద్ విజయవంతం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో, పీలేరు -చిత్తూరు జాతీయ రహదారిలో, కొత్తపేట మంగళంపేట పులిచెర్ల ప్రాంతాలలో బంద్ ను విజయవంతంగా నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

7న చేనేత వస్త్రాలు ధరించండి : తహసీల్దార్

విశాలాంధ్ర - సోమల : బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా స్వదేశీ వస్తువులు తయారీ, విదేశీ వస్తువుల బహిష్కరణ నినాదంతో 1907 సం.ఆగస్ట్ 7 వతేదీన స్వాతంత్ర్య సంగ్రామం లో భాగంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభ మైన సందర్భంగా అతేది ని ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ చేనేత దినోత్సవం ను జరుపుతున్నారు. ఈ క్రమంలో ఆగస్టు 7 వతేదీన ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని జిల్లా అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మండలం లోని ప్రజలు ప్రభుత్వ ఆదేశాల మేరకు తు.చ.తప్పకుండా పాటించాలని మండల తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

కుప్పం అభివృద్ధి కనిపించక పోవడం విడ్డూరం

- మాజీ సీఎం. పీఏ. మనోహర్

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు అరాచకాలకు పాల్పడుతూ ప్రజలకు భయాందోళనకు గురి చేస్తు న్నారని మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారాచంద్రబాబునాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని బీ ఎం ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన తెలుగు యువత సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పుంగనూరు నియోజకవర్గంలో అడుగు పెట్టకుండా అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు కుట్ర పూరితంగా వ్యవహరించారని పోలీసులు వైసీపీ నేతలను నియంత్రించడంలో విఫలమై వారికి కొమ్ము కాస్తూ తెలుగు దేశం పార్టీ శ్రేణులపై లాఠీఛార్జి చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరిపైనా ఎటువంటి దాడులకు పాల్పడలేదని ఆత్మ రక్షణ కోసం ప్రయత్నం చేశామని అంతే తప్ప ఎవరిపైనా ఎటువంటి దాడికి పాల్పడ లేదని అటువంటి నీచమైన సంస్కృతి వైసీపీదే అన్నారు అరాచకాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం వారి నైజమని ఆయన దుయ్యబ ట్టారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ, రెడ్డి మరియు మాజీ జెడ్పీటీసీమునస్వామి, తెలుగు దేశం పార్టీ నాయకులు సీతాపతి, రామకృష్ణప్ప ,చలపతి, చిన్నికృష్ణ, వెంకటాచలం, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అరాచకాలు సాగనివ్వం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రంలోని టిడిపి అరాచకాలు సాగనివ్వబోమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు .శుక్రవారం పుంగనూరులో జరిగిన ఘర్షణలలో టిడిపి కార్యకర్తలు పోలీసులపై జరిపిన దాడులను నిరసిస్తూ చిత్తూరు జిల్లా బందుకు వైయస్సార్సీపి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన బంగారుపాళ్యంలో శనివారం వైయస్సార్సీపి శ్రేణులు పట్టణంలోని నాలుగు రోడ్ల కోడలిందలి చేరుకొని రోడ్డుపై బైఠాయించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా ,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్ ,వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,నాయకులు ప్రకాష్ రెడ్డి ,కిషోర్ కుమార్ రెడ్డి, మహేంద్ర, కావలి శ్రీనివాసులు, ప్రభు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి: బాబురెడ్డి

విశాలాంధ్ర - రామకుప్పం : శుక్రవారం పుంగనూరు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు భరత్ పిలుపు మేరకు శనివారం మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి సుబ్రహ్మణ్యం, సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి వైస్ సర్పంచ్ ఏజాజ్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, సర్పంచులు ఆనందప్ప , రాజగోపాల్, సికిందర్ , ఎంపిటిసి లు ఫిర్దౌస్ తజమ్ముల్ పాషా, సౌమ్య రాజగోపాల్, వైసిపి నాయకులు కేశవరెడ్డి, సైఫుల్లా సాబ్, గయాజుద్దీన, నారాయణ సామి , ఖయ్యుం, అబ్దుల్లా, యశ్వంత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రవి నాయక్, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

వంద మంది టిడిపి శ్రేణులపై కేసు నమోదు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటన లో పోలీసులు పై జరిగిన దాడి ఘటనలో శనివారం రోజున వంద మంది టిడిపి శ్రేణులపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది సోషల్ మీడియా చానల్లో పత్రికల ద్వారా వచ్చిన క్లిప్పింగ్ ద్వారా దాదాపు 50 మందిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు మనకున్న సమాచారం ఏది ఏమైనా ఒక్కసారిగా పోలీసులు టిడిపి శ్రేణుల ఆచూకీ కోసం పోలీసులు టిడిపి ఇళ్ల వద్ద కు వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతున్నది ఏదేమైనా పోలీసుల తీరు బాగాలేదని ఎండబెట్టడం జరిగింది ప్రజాసంబద్ధంగా రాజ్యాంగబద్ధంగా పోలీసులు పని చేయాలని పలువురు టిడిపి శ్రేణుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోండి

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు: రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని వైసీపీ నాయకులు అన్నారు పుంగునూరు అంగళ్లు లో చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో పోలీసులపై టిడిపి కార్యకర్తలు రాళ్లదాడి జరపడంపై దీన్ని ఖండిస్తూ వైసీపీ నాయకులు శనివారం నాడు బస్టాండ్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి ఓటమి భయం పట్టుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాడని ఇకనైనా తీరు మార్చుకుని రాజకీయాలు చేస్తే బాగుంటుందని రాజకీయాలు రాజకీయాలుగా చేసుకోవాలని అంతేగాని ప్రజలను రెచ్చగొట్టే పనులు చేయకూడదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుణ రెడ్డి పూర్ణచంద్రారెడ్డి వేల్కూర్ బాబు రెడ్డి బోడపాటి నరసింహ నాయుడు సురేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి ముని రాజారెడ్డి సుధాకర్ నాయుడు పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మానవీయ విలువలకు దర్పణం 'లోపలిమాట' పుస్తకం

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి పుస్తకం అందజేత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : 'లోపలిమాట' పుస్తకం మానవీయ విలువలకు దర్పణం పడుతున్నదని వక్తలు అభిప్రాయపడ్డారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, కథారచయిత, అరసం సభ్యులు దేవి ప్రసాద్ ఒబ్బు తాజా రచన 'లోపలిమాట' పుస్తకాన్ని శనివారం ఉదయం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు తిరుపతిలోని ఒక ప్రైవేట్ హెటల్‌లో కలసి వారికి పుస్తకాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ - 'లోపలి మాట' వంటి సృజనాత్మక పుస్త కాలు నేటి సమాజానికి ఎంతో అవసరం అంటూ రచయితను అభినందించారు. ముఖ్యంగా బడిపిల్లలు పుస్తక పఠనం అలవారచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషో ద్యమ సమితి నాయకులు డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, ఉపాధ్యాయులు నాదెండ్ల మురళి, కోలా ఆనంద్, భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు స్వాగతం పలికిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీనారాచంద్ర బాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుధబేరి కార్యక్ర మానికి రేణిగుంట,బాలాజీ రిజ ర్వాయర్‌కి విచ్చేస్తున్న సంద ర్భంగా వెంకటగిరి నియోజ కవ ర్గం నుండి భారీ కారు ర్యాలీతో బయలుదేరి వారికి ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు కలిశారు.

సుబ్రహ్మణ్యంస్వామికి శూలం వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యంస్వామికి శనివారం శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేటకు చెందిన మోహన్ అనే భక్తుడు రూ.15వేలు విలువచేసే శూలం బహూకరించారు. ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, పసల సుమతి ఈ శూలం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఏఈవో సతీష్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన డాక్టర్ పి.బాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను కడప ఆర్జేడి కళాశాల విద్యాశాఖ అధికారి డా.పి.బాబు శనివారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలకు సంబంధించిన ముఖ్య మైన అకాడమిక్, ఆఫీసు రికార్డులను పరిశీలించి తగిన సూచనలు అందించారు విద్యాబోధనలో, రీసెర్చ్ పరంగా అధ్యాపకులకు అనేక సూచనలను సలహాలను తెలియజేశారు ఇందులో భాగంగా ఆర్జేడి కళా శాల భవనాలను సందర్శించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాజ శేఖర్ తెలియజేశారు. కళాశాలలో జాయిన్ అవ్వటానికి వచ్చినటువంటి ప్రథమ సంవత్సర విద్యార్థులతో ముచ్చటించి మహిళా విద్య ప్రాధాన్యతను తెలియజేసి వారిని ప్రోత్సహించారు.

నగరంలో రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్ ని తిరుపతి జిల్లాలోని తుడా రోడ్ ప్రాంతంలో తమ నాల్గవ నూతన స్టోర్ ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ స్టోర్ తిరుపతి ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెలించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉందన్నారు. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్ కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం ఉంటుందన్నారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చన్నారు. ఆంతే కాదు రూ.3999 కొనుగోలు పై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారనీ వివారించారు.

లారీ ఇంజిన్‌లో చెలరేగిన మంటలు

విశాలాంధ్ర - రేణిగుంట : కంటైనర్ లారీ ఇంజిన్ లొ అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో లారీ దగ్దమైన సంఘటన రేణి గుంటలో చోటు చేసు కుంది. రేణిగుంట పరి ధిలోని రమణ విలాస్ సర్కిల్ శనివారం కంటైనర్ లారీలో ఆకస్మా త్తుగా మంటలు చెలరేగి ఇంజిన్ కేబిన్ పూర్తిగా దగ్దమైన సంఘ టన చోటుచే సుకుంది. రేణిగుంట పోలీసులు తెలిపిన సమాచారం మేరకు రేణిగుంట నుండి శ్రీకాళహస్తి వైపు వెళ్లే మార్గం లో విష్ణు భవన్ వద్ద కంటైనర్ లారీ రోడ్డు పక్కన పార్కింగ్ చేసింది. లారీ ఇంజిన్‌లో సాంకే తిక లోపంతో అకస్మాత్తుగా మంటలు వ్యాపిం చాయని అన్నారు. సమా చారం అందుకున్న రేణి గుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిం చారు. లారీలో మంటలు భారీగా వ్యాపిస్తుండడంతో అగ్నిమాపక అధికారులకు తెలియ జేసారు. సంఘటన స్థలానికి చేరు కున్న అగ్నిమాపక సిబ్బంది ప్రమా దం జరిగిన ఇంజిన్ లోని మంట లను అదుపు చేశారు. లారీ ఇంజన్ ముందు భాగం పూర్తిగా కాలిపో యిందని తెలిపారు. కంటైనర్ లోని వస్తువులకు ఎటువంటి నష్టం కలగలేద న్నారు. రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల సంఘం సూచనలు తప్పక పాటించాలి

ఎస్.ఎస్.ఆర్ -2024 జాబితా పక్కాగా తయారుకావాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల సంఘం ఈ నెల 2,3 తేదీల్లో విశాఖలో నిర్వహించిన సమీక్ష లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 లో ప్రతి ఓటరు తొలగింపు, చేర్పులకు సంబంధించిన రికార్డులు నిర్వహణ వుండాలని ఎన్నికల కమిషన్ అడిగినప్పుడు చూపాల్సి వుంటుందని తేడా వుంటే చర్యలు తీవ్రగంగా వుంటుం దని తెలిపారని ఆమేరకు పక్కాగా వుండాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డిఅన్నారు.శనివారము సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితా సవరణ -2024 పై ఈ ఆర్ ఓ , ఏ ఈ ఆర్‌ఓలతో జిల్లా కలెక్టర్ , జేసి డి కే బాలాజీ సమీక్ష నిర్వహిం చారు.జే సి మాట్లాడుతూ ఎన్నికల సంఘం సమీక్షకు హజరయ్యా యనని పలు సూచనలు చేశారని తప్పక పాటించాలని , ప్రతి ఓటరు రికార్డు వుండాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల సంఘం వారి యాప్ ఆన్ లైన్ అప్ లోడ్ చేసినా తప్పని సరిగా సంబంధిత ఫారమ్‌లో ఆ ఇంటివారి సంతకం వుండాలని అన్నా రు. డోర్ నెంబర్ కు సరిపడా ఓటరు కార్డు వుండాలి అన్నారు. కొత్త వారి ఓటరు నమోదు పూర్తి స్థాయిలో జరగాలి అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి బి ఎల్ ఓ లు వెళ్లి ఓటరు వివరాలు సేకరిస్తున్నారు, ఎలాంటి పొరపాట్లు జరిగినా ఈ ఆర్ ఓ భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. అందుకే ఈ ఆర్ ఓ లు , ఏఈఆర్‌ఓలు పర్యవేక్షణ తో పక్కా ఓటర్ల జాబితా తయారులో భాగస్వామ్యులు కావాలని అన్నారు. పిర్యాదులు ఎన్నికల సంఘం కు పక్కా ఆధారాలతో అందిస్తున్నారని పిర్యాదు పరిశీలనలో నిజ మని తేలితే చర్యలు తీవ్రతరం వుంటుందన్నారు. ఫారం 7 ఆధారంగా ఫోటో అప్డేట్ జరగాలని అన్నారు. తిరుపతిలో ప్రతి ఇంటికి డోర్ నెంబర్ వుండాలి, ఆనెంబర్ ప్రకారం ఓటరు గుర్తింపు కార్డు వుండాలి అన్నారు. గ్రామాల్లో కూడా డోర్ నెంబర్‌లు ఏర్పాటు చేయాలి ఆప్రకారం ఓటరు కార్డు వుండాలి అన్నారు. బి ఎల్ ఓ ల నుండి అందరి ఎన్నికల అధికారులకు ఎన్నికల మాన్యు వల్ వుంది తరో అవ్వాలి అన్నారు. యువ ఓటర్లు నమోదు జరగా లని, ప్రతి కళాశాలలు తిరిగి ఏ నియోజక వర్గం సంబంధించిన వారికి వారి ప్రాంత నియోజక వర్గం లో నమోదు చేయించాలి అన్నారు. డెత్ ఓటరు తొలగింపులో డెత్ సర్టిఫికెట్ తప్పని సరి లేదా కుటుంబ సభ్యుల అఫడవిట్ వుండాలన్నారు. ప్రతి క్లైము వారంలోపు పరిష్కరించేలా చూడాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటుతో నిర్ణయం తీసుకోవాలని అన్నారు. చిన్న పొరపాట్లు కూడా తావు లేకుండా చూడాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో బిఎల్‌ఓతో పాటు ఎట్టి పరిస్థితుల్లో వాలింటర్ వెళ్ళరాదు. బి ఎల్ ఓ మాన్యు యూవల్ రిజిస్టర్ నిర్వహించాలి, ఈనెల 21 లోపు ప్రతి ఇళ్లు తిరిగి నమోదు పూర్తి చేయాలి అన్నారు. ఓటరు తొలగింపు , చేర్పులకు పక్కా రికార్డులు వుండాలి అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో వున్న ప్రతి ఓటరు పరిశీలన అవసరం వుందని తెలిపారు. ఈ సమీక్షలో ఈఆర్వోలు గూడూరు -కిరణ్ కుమార్, చంద్రగిరి- కనక నరసారెడ్డి, తిరుపతి - హరిత, శ్రీకాళహస్తి- రామారావు, సత్యవేడు శ్రీనివాసులు, సూళ్లూరుపేట - చంద్ర ముని, ఏఈఆర్‌వోలు , ఎన్నికల డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పునరుద్దిస్తాం

----- పులివర్తి సుధా రెడ్డి -----

విశాలాంధ్ర- పాకాల : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు పంచాయతీ, కొత్త పచ్చి పాల పల్లి వాస్తవ్యులు కోదండ నాయుడు ఎనమందల గంగి నాయు డు మరియు ఎనమందల రవి నాయుడు అన్నా క్యాం టీన్ ద్వా రా ఉచిత భోజన పంపిణీ ఏర్పాటు చేశారు. సంతకు వచ్చే ప్రజ లకు, పేదలకు, రైతులకు, కూలీలకు భోజనం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ చిత్తూరు పార్లమెం టరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్య ర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ముఖ్య అతిథిగా ఇచ్చేశారు. ఐదు రూపాయలకే కడుపు నింపుతున్న అన్న క్యాం టీన్ పథకాన్ని రద్దుచేయడం చాలా బాధాకరమని అన్నారు .తెలు గుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్ పథకం కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సిటీలో సిఐఇఎల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : ప్రముఖ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్, గ్రూ ప్‌సిఐఈఎల్ తమ కార్యాలయాన్ని శ్రీ సిటీలో ప్రారంభించిందని ఆగ్రూప్‌చైర్‌పర్సన్ మఫోయ్ కె.పాండి యరా జన్ అన్నారు. శనివారం అయిన విలేకరులతో మాట్లాడు తూ క్లస్టర్-అప్రోచ్ వ్యూహం ద్వారా విస్తృత శ్రేణిలో దేశ వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహించాలని సైల్ ప్రయత్ని స్తూతుంది, దేశం యొక్క ఆర్థిక అభివృద్ధికి కీలక సహకారిగా ఉం టుంది. భారతప్ర భుత్వ, ఎంఎస్ డిఈ జారీ చేసిన ఎన్ ఏపిఏస్ (నేషనల్ అప్రెం టీస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్) లైసెన్స్ ద్వారా దేశ వ్యాప్తంగా విస్తృ తంగా విస్తరించి, టీలైన్ సూపర్‌వైజర్ల నుండి సీనియర్ ఎగ్జిక్యూ టివ్‌లు, ఫంక్షనల్ నిపుణుల వరకు పరిశ్రమ విభాగాలలో సరైన ప్రతిభ, ఖచ్చితమైన అవసరాన్ని సైల్ గుర్తిం చిందన్నారు. సైల్ కొత్త కార్యాలయం శ్రీ సిటీ, చుట్టుపక్కల ఉన్న కంపెనీల ప్రతి భఅవసరాలను తీర్చడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు.

అన్నయ్యను ఆశీర్వదించండి

గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలన్నా.. చంద్రగిరి నియోజకవర్గ పరిధి లోని పల్లెల్లో జరిగే అభివృద్ధి పనులు వంద శాతం పూర్తి కావాలన్నా వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం రామ చంద్రాపురం మండలం రావిళ్ల వారిపల్లి పంచాయతీ పరిధిలో "గడపగ డపకు మీ హర్షిత్ " కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం చేసిన మేలును వివరించడం, స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి పల్లెల్లో పరుగులు పెట్టించిన ప్రగతి పనులను వివరించారు. కోట్లాది రూపాయల నిధులతో సుదీర్ఘ కాలం నాటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికి మాత్రమే దక్కుతుం దన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఒక్కో పంచాయతీకి రెండు నుంచి పది కోట్ల వరకు నిధులు ఖర్చు చేసి మౌళిక సదుపాయాలు కల్పిం చడం ఒక్క చెవిరెడ్డికి మాత్రమే సాధ్యమైందన్నారు. కరోనా వంటి కష్టం వచ్చినా, వరదలు వంటి విపత్తు వచ్చినా, కష్టంలోనూ, సంతోష ంలోనూ ప్రజల వెంట నేనున్నాను అంటూ నిత్యం పరితపించే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డగా జనం ముందుకు వచ్చిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని కోరారు. తన సోదురుడు మోహిత్ రెడ్డి గెలుపు కోసం గడప గడపకు వచ్చిన హర్షిత్ రెడ్డిని అక్కడి జనం సాదరంగా ఆహ్వానిం చారు. కన్నబి డ్డలు, కట్టుకున్న వారే దూరంగా వున్న కరోనా సమయ ంలో చెవిరెడ్డి చేసిన మేలును ఆ జన్మాంతం గుర్తు పెట్టుకుంటామని, ఆ కుటుంబానికి వెన్నంటి నిలిచి ఆయన బిడ్డను తమ ఇంటి బిడ్డగా ఆదరిస్తామని పలు వురు మహిళలు హర్షిత్ రెడ్డికి మాట ఇవ్వడంతో క్రుతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలపై అక్కడి పంచాయతీ, మండల స్థాయి అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి పూల వర్షం కురిపిస్తూ యువత సందడి చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈకార్య కమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, జడ్పీ టిసి డిల్లీ రాణి,, ఎంపిటిసి సభ్యులు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,జి మునేంద్రబాబు, ఎద్దుల రాజేష్, డివిజనల్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి, యన్ యోగానంధ్ రెడ్డి, గణపతి రెడ్డి, కొట్టే వేణునాధంరెడ్డి,నెల్లేపల్లి వెంకటేష్, యస్ యస్ కోటి యాదవ్, ఎంపిడిఓ మహ్మద్ రఫీ, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, ఆర్ ఐ కృష్ణమ్మ, వ్యవసాయ అధికారి ప్రవంతి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేవతి, మండల విద్యాశాఖాధికారి యం జయవేలు, పంచాయతీ కార్యదర్శి సుకుమార్, గ్రామ, సచివాలయం వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'తడ' సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా తడ ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రశాంతంగా ముగిసింది. ఎంపీపీ కొళివి రఘు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి అమోస్ బాబు మాట్లాడుతూ మండల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని లబ్ధిదారులకు అవసరమైన పత్రాలను ఉచితంగా అందజేశామని జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలియజేశారు.జిల్లా కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ గండవరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు సర్పంచ్, ఎంపీటీసీలు గ్రామాల్లో ఏదైనా సమస్యలు చెబితే వెంటనే స్పందించాలని మీ సమస్యలు ఏమైనా ఉంటే సర్వసభ్య సమావేశం వేదికగా తెలియజే యవచ్చు అని తెలిపారు హౌసింగ్ డిపార్ట్మెంట్ సంబంధించి నివేది కలు డిపార్ట్మెంట్ ఏఈ సత్యనారాయణ చదివి వినిపించారు మం డల పరిధిలో ఎన్ని ఇల్లు పూర్తి అయినాయి ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి బేస్మెంట్ లెవల్‌లో ఎన్ని ఉన్నాయి పూర్తి వివరాలు వివ రించారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని సర్పం చులను ఎంపీటీసీలను కోరారు. పంచాయితీ రాజ్ డి ఈ రమణ య్య మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వేస్తున్న సిసి రోడ్లు సచివాలయం నిర్మాణాల గురించి వివరించారు. ఎంపీపీ కొళివి రఘురెడ్డి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రావలసిన పెండింగ్ బిల్లులను కాంట్రాక్టర్లకు త్వరగా అందించేలా చూడాలని పంచా యితీ రాజ్ డిఈ రమణయ్యను కోరారు. ఈవోపీఆర్‌డి శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్తను సేకరించి చెత్త ద్వారా సంపద సంపద కేంద్రాలకు తరలిస్తున్నామని గ్రామాలు పరిశు భ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండల పరిధిలో గ్రామాలకు జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామాలుగా అవార్డులు అందుకోవడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ శరత్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో భూములు రీ సర్వే నిర్వహిస్తున్నామని మండల పరిధిలోని ఆరు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని మిగతా 19 గ్రామాలలో రీ సర్వే జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని రీ సర్వేలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే మండల రెవెన్యూ అధికారులను సంప్రదించాలని రైతులు రీ సర్వేకు సహకరించాలని తెలిపారు. తడ వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్ మాట్లాడుతూ జగనన్న ఇల్లు నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని అర్హత ఉన్న ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితులు అనేకమంది ఉన్నారని కోరగా, డిప్యూటీ తాసిల్దార్ శరత్ కుమార్ స్పందిస్తూ గ్రామస్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖ ఏఈ మురళి మాట్లాడు తూ మండల పరిధిలో విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్క రిస్తున్నామని ఎస్సీ, ఎస్టీలకు, ఇంతకుముందు 100 యూనిట్లు ఉచితంగా ప్రభుత్వం అందించేదని దానిని ఇప్పుడు 200 యూనిట్లకు ప్రభుత్వం పెంచిందని అర్హులు ఎవరైనా ఉంటే వారి ఆధార్ సర్వీస్ కు అను సంధానం చేసుకోవాలని సమస్యలు ఏవైనా ఉంటే సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జునరావు, ఏ పి ఎమ్ రాజారెడ్డి,మండలపరిధిలోని వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు

- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తాం
- మూలపడవ పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ డిఇఓ

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని మూలపడవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఇబ్బంది పడుతుండడంతో విశాలాంధ్ర పత్రికలో బుదవారం ప్రచురించిన నాడు ఘన కీర్తి-నేడు దుస్థితి ఏడాదిగా ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యా యుల పోస్ట్ తూ తూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అన్న కథనానికి స్పందించిన గూడూరు డిప్యూటీ డీఈవో శివ ప్రకాష్ రెడ్డి శనివారం మూలపడవ జిల్లా పరిస్థితి ఉన్నత పాఠశాలను పరిశీలించి ప్రతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులు ఎలా చదువుతున్నారో ఆరా తీశారు అధ్యాపకులను సమావేశపరిచి పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు విద్యార్థుల విషయంలో చదువుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్న డిప్యూటీ డీఈవో అనంతరం డీఈవో విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ పాఠశాలలో సిబ్బంది కొరత వాస్తవమేనని ఆ కొరతను తొందర్లోనే ఫిల్ చేయడం జరుగు తుందని అంతేకాక బస్సు సౌకర్యం లేక ఈ చుట్టుపక్కల గ్రామాల నుండి పాఠశాలకు విద్యార్థులు రావడానికి ఇబ్బంది పడుతున్నారని ఈ విషయమై వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ కి లెటర్ పంపి బస్సు సౌకర్యం కల్పించడం జరుగు తుందని అదేవిధంగా పాఠశాలలో ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను త్వర లోనే భర్తీ చేస్తామని ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించకుండా పాఠశాలకు సమయానికి వచ్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు లను పరిశీలించిన ఆయన ఈ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు ఆయనవెంట మూలపడవ సర్పంచ్ కిషోర్ ఉన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించడం బాధాకరం

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చిత్తూరు జిల్లా పుంగనూరులో ఘటనపై చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు సృష్టించిన రక్తపాతానికి వైఎస్ఆర్సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సామూహిక నిరసన కార్యక్రమం చేపట్టారు. టవర్ క్లాక్ వద్ద నల్ల జెండాలు చేతబట్టి మౌనంగా మానవహారం నిర్వహించారు. అనం తరం అక్కడ నుంచి పూతలపట్టు - నాయుడు పేట జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 14 సంవత్సరాల పాటు సీఎం గా పనిచేసిన చంద్రబాబు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశగా వ్యవహరించడం బాధాకం మన్నారు. ఈ పరిణామాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురిచేసిన సంఘ విద్రోహ శక్తులను వదిలిపెట్టవద్దని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అల్లర్లకు పాల్పడాలన్నా భయం కలిగించే విధంగా శిక్షించాలన్నారు. ఈ అల్లర్లలో తీవ్రంగా గాయపడిన 27 మంది పోలీసులకు, సామాన్య ప్రజలకు తన సానుభూతిని తెలియజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

అంగన్వాడీ,ప్రాథమిక పాఠశాలలో నోట్ పుస్తకాలు పలకలు పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పంపాకం పంచాయతీలోని పనపాకం అంగన్వాడి కేంద్రం,ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలను యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి పంపిణీ చేశారు.తిరుపతి పట్టణం కొర్లకుంటలోని సమర్థ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా మందిర వ్యవస్థాపకులు జవ్వాజి సాంబశివయ్య,భాగ్యమ్మ దంపతులు,వితరణతో నోట్ బుక్స్,పలకలను ముఖ్యఅథిగా వచ్చిన చంద్రగిరి యంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో భాగంగా సాయిబాబా ట్రస్ట్ ద్వారా అందజేశారు. ఈసంద ర్భంగా యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ట్రస్ట్ ద్వారా సాంబశి వయ్య,దంపతులు ఏదోఒక కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. మానవుడు సేవాభావంతో,తనకు తోచిన సహాయం ఇతరులకు చేయాలన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా చంద్రగిరి మం డలం పనపాకం పంచాయితీ లోని అరిగిలవారిపల్లి,పనపాకం, ప్రాథమిక పాఠశాలకు,అంగన్వాడీ కేంద్రాలకు నోట్ బుక్స్,పలకలను, అందజేశారు. సాంబశివయ్య,భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి వెంకటరత్నం,పానేటి చెంగల్రాయులు, కసాగో పాల్,లోకేష్ రెడ్డి,యన్.గిరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ తల్లిపాలు వారోత్సవాలు

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని నిడిగుర్తి సెక్టార్లో గల నిమ్మువానితిప్ప,నిడిగుర్తి ఎస్టి కాలనీలోని అంగన్వాడి సెంటర్లలో శనివారం జాతీయ తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ఆ కేంద్రంలోని అంగనవాడి కార్యకర్త గంగమ్మ ఆధ్వర్యంలో ఆయా కేంద్రానికి సంబంధించిన లబ్ధిదారులు అందరూ కలిసి తల్లిపాలు వారోత్సవాలను నిర్వహిం చారు ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి సంవత్సరం ఒకటి వ తారీకు నుండి 7వ తారీఖు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగానే కేంద్రంలోని లబ్ధిదారులు బిడ్డ పుట్టిన నాటి నుండి ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టిం చాలని బిడ్డ పుట్టినప్పుడు తల్లి నుండి వచ్చే ముర్రిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మస్తానమ్మ,మహిళ పోలీస్ సుగుణ, అంగనవాడి వర్కర్‌జ్యోతి,ఆశవర్కర్‌ఆదిలక్ష్మి,మంజులమ్మ,కోటమ్మచెంచమ్మ,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ యూనిట్‌ను ప్రారంభించిన జడ్పిటిసి



విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్తగా నిర్మించిన మినరల్ వాటర్ యూనిట్ను స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు.శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మినరల్ వాటర్ యూని ట్,నూతన బోరు, మరుగుదొడ్లకు ప్రారంభోత్సవం చేశారు.దాసుకుప్పం గ్రామంలో నడుస్తున్న గ్రామీణ క్రిస్టియన్ లెఫర్స్ సంక్షేమ అసోసియేషన్ దాదాపు పది లక్షల రూపాయల వ్యయంతో వెయ్యి లీటర్ల సామర్థ్యం ఉన్న మినీ వాటర్ ట్యాంకు,నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటుతోపాటు నూతన బోరు, మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లను నిర్మించారు.గతంలో కళాశాలలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో ముఖ్యంగా మహిళ విద్యార్థులు ఇబ్బందులు పడడం సర్వసాధారణంగా మారింది.ఈ నేపథ్యంలో సురక్షితమైన తాగునీరు,మరుగుదొడ్లు వంటి సౌకర్యాల కోసం ప్రిన్సిపాల్ సురేష్‌బాబు ఇటు స్థానిక ప్రజాప్రతినిధులను,అటు క్రిస్టియన్ లెఫర్స్ సంక్షేమ అసోసియేషన్ను సంప్రదించారు.ఈ నేపథ్యంలోనే దాసుకుప్పం గ్రామీణ క్రిస్టియన్ లెఫర్స్ సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షులు మార్విన్‌అన్నూ సానుకూలంగా స్పందించడంతో కళాశాలలో మినరల్ వాటర్ యూనిట్, మరు గుదొడ్లు, నూతన బోరు ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మినరల్ వాటర్ యూనిట్,కొత్త మరుగుదొడ్లు,బోరు తదితర వాటికి అధ్యాపకులు ,విద్యార్థుల కోలాహలం మధ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవింద్,హన్న,హరిప్రసాద్, మురళీమోహన్,ఢిల్లీ ప్రసాద్,రవిశంకర్, సుధాకర్,భాష,వెంకటేశ్వర్లు పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక బజారు వీధి నందు గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానం నందు అధిక శ్రావణమాసం మూడవ శుక్రవారం,పురుషోత్తమ మాస సందర్భంగా రాధా కృష్ణులు విగ్రహములు ఏర్పాటుచేసి లక్ష తులసి దళాలతో విష్ణు సహస్రనామం పారాయణం చేశారు. పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది ఆర్య వైశ్య మహిళలు పాల్గొ న్నారు. కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి రాధాకృష్ణులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి ,వాసవి మహిళా మండలిసభ్యులు,వాసవిసేవకులు, వాసవి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

చెట్లు నరికారు - చర్యలు తీసుకోండి

---- డిఎస్పికి ఫిర్యాదు ----

విశాలాంధ్ర - గూడూరు : ఎస్కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దశాబ్దాల వయసు కలిగిన చెట్లను నరికి వేసిన విషయమై గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డికి స్థానిక పర్యావరణ సంక్షేమ వాలంటరీగా పని చేస్తున్న మేక శివకుమార్ శనివారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ కళాశాలలోని వారు బయట దళారికి చెట్లు అమ్మి వేశారని, సదరు వ్యక్తి ఎటువంటి ఫారెస్ట్ పర్మిషన్ పొందకుండా వాటిని అమ్ముకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ అక్రమంగా చెట్లని నరికినందున ఆ విషయమై గూడూర్ డిఎస్పీ విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదానికి గురైన మహిళ



విశాలాంధ్ర - బాలాయపల్లి : గూడూరు వెంకటగిరి రోడ్డు మార్గం బాలాయపల్లి మండలం యాచవరం సమీపం వద్ద ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆటో నడవడంతో ఆటోలో ప్రయాణం చేస్తున్న కనూపూరు.వెంకటమ్మ అనే మహిళ ఆటోలో నుంచి కిందపడి తీవ్ర గాయాలు ఆయన సంఘటన శనివారం జరిగింది.బాధితులు కథనం మేరకు గూడూరు నుంచి వెంకటగిరి కి వెళ్తున్న ఆటో లో బాలాయపల్లి వద్ద అటోఎక్కి యాచ వరం కు బయలుదేరింది గ్రామ సమీపం వద్ద ఉన్న స్పీడ్ బ్రేక్ వద్ద ఆటో లో నుంచి కింద పడిపోవడంతో ఎడమ కాలికి తీవ్ర గాయం అయింది. దీంతో చికిత్స నిమిత్తం వెంకటగిరి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించాలని సిపారసు చేయడంతో తిరుపతికి తరలించారు.